# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 23 సెప్టెంబర్ 2025


## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుత్బుల్లాపూర్ గ్రామంలో,శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో, శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్, కుటుంబ సమేతంగా విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ, గత 32 సంవత్సరాలుగా, శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా ఉత్సవాలను శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నదన్నారు.అమ్మవారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలలందరిని చల్లగా చూడాలని, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కలిగించాలని వేడుకున్నానన్నారు.అమ్మవారి పూజా కార్యక్రమాలకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు బూడిద రఘురాములు గౌడ్, కూన అశోక్ గౌడ్, శాతూరు మహేష్,రత్నం కిరణ్ కుమార్ గౌడ్,ఠాకూర్ విజయేందర్ సింగ్, నార్ల కంటి శ్యామ్ కుర్మా, నక్క నాగరాజ్, సునీల్,నక్క ఫణీంద్ర రాజు , అఖిల్, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల మధుసూదనాచార్యులు, తిరుమల కృష్ణ చైతన్య, తిరుమల రామానుజాచార్యులు కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది బీసీ ల రాజ్యమే : వట్టె జానయ్య యాదవ్



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 22 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బడుగు బలహీన వర్గాల రాజ్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. నూతనంగా ఏర్పాటైన టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మొదటి సారిగా జిల్లా కేంద్రానికి విచ్చేసిన వట్టే జానయ్య యాదవ్ కు అధికారులు నాయకులు అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాల నుండి మహిళలు బోనాలతో డప్పు దరువుల వాయిద్యాల మధ్య స్వాగతం పలికారు. కోర్టు పిఎస్ఆర్ సెంటర్ విలాస్ మీదుగా పాత బస్టాండ్ ఫ్లైఓవర్ చేరుకొని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జానయ్య ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ... గడచిన 70 ఏళ్లుగా అగ్రకులాల ఆధిపత్యం లో అధికారం చలాయిస్తూ బడుగు బలహీన వర్గాలను అనగతొక్కయని రాష్ట్రంలో 90 శాతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలను మోసం చేస్తూ ఇంతకాలం అధికారం అనుభవిస్తున్నారని కానీ ఇప్పుడు రాజకీయ చైతన్యం బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల్లో మొదలైందని మన ఓట్లు మనం వేసుకొని రాజ్యాన్ని దక్కించుకొని పాలన బీసీ వర్గాలు ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేరుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వట్టే రేణుకా జానయ్య యాదవ్, కుంభం రాజేందర్ , మీర్ అక్బర్ , రాజేష్ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో మంగళవారం జరిగే రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల, వృద్ధు ల సంక్షేమ ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యట నను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కోరారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు భూపాలపల్లి మండలం దూదేకులపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, 2:30 గంటలకు గొల్లబుద్ధారం గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికపై మంత్రి మాట్లాడనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి పర్యటన నేపథ్యంలోసంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,మీడియా కాంగ్రెస్ నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బాలా త్రిపుర సుందరిగా అలరించిన అమ్మవారు



**కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం):** సోమవారం కోదాడ పట్టణం లోని కోదండ రామాలయం ప్రాంగణంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా భక్తులను అలరించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మొదటి రోజు ఈ అలంకరణను నిర్వహించినట్లు అర్చక స్వాములు తెలిపారు. తెల్లవారుజాముననే భక్తులు భారీ సంఖ్యలో రామాలయ ఆవరణకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం మహిళా భక్తురాలు భారీ సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణ భారతి ట్రస్ట్ సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాలలో నిర్వాహక కమిటీ పైడిమర్రి నారాయణరావు, పైడిమర్రి వెంకట్ నారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, మహంకాళి సత్యనారాయణ, స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని నయా నగర్ లో జ్యోతి అపార్ట్మెంట్ సమీపంలో ఏర్పాటు చేసిన దేవీ మండపంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.


## సామాజిక సేవలో యువత ముందుండాలి

### -మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 ( నినాదం ):** సామాజిక సేవలో యువత ముందుండాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోనీ పరెడ్డిగూడెం గ్రామంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గమాత విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత శంబి రెడ్డి నీ యూత్ కమిటీ సభ్యులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శంబి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా కొనసాగుతున్న దేవినవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గమాత విగ్రహాలకు చీరలు అందజేశారు. కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే కాకుండా బడుగు, బలహీన వర్గాలలో ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకునేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు పిట్ట సాయి, సంతోష్, సందీప్, సిద్దు వెంకన్న , అమరారపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 ( నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యాని కేతన్ లో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని,గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ఆరోగ్య పరిరక్షణపై ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని,విధి నిర్వహ ణలో మానసిక ఒత్తిడికి గురయ్యే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తరచూ పరీక్షలు చేయించుకోవాల న్నారు.ఈ వైద్య శిబిరంలో ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి వారిచే గుండె సంబంధిత పరీక్షలైన 2డి ఎకో,ఈసీజీతో పాటు బీపీ, షుగర్ కు సంబంధించిన పరీక్షలను గుండె వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్ డాక్టర్ లు నిర్వహించారు.శ్రీ విరాజ్ ఆసుపత్రి, పెద్దపల్లి ఉచిత దంత పరీక్షలు, విద్యార్థినీ విద్యార్థులకు మహిళా డాక్టర్ చే పరీక్షలు,శరత్ మాక్స్ విజన్ వారిచే కంప్యూటర్ తో కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారుగా 350 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజినీ దేవి,పూదరి దత్తాగౌడ్,డా.రాజ్ కుమార్,డా.విష్ణు చంద్రిక,ఫార్చ్యూన్ మెడికేర్ ఆసుపత్రి ప్రతినిధి గజవెల్లి గణేష్,ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

# భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**-షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి**



చెన్నూరు సెప్టెంబర్ 22(నినాదం) మంచిర్యాల జిల్లాలోని భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్, మండల తహసీల్దార్ వనజ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజల సంక్షేమంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 15వ ఆర్థిక ప్రణాళికలో 1 కోటి 43 లక్షల రూపాయల నిధులతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సి.సి. రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భీమారంలో 15 కోట్ల రూపాయలతో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి మండలాలలో పంట సాగుకు అవసరమైన 500 టన్నుల యూరియా అదనంగా అందించడం జరుగుతుందని, రైతులు ముందస్తుగా రబీ కోసం కాకుండా అవసరం మేరకు యూరియా వినియోగించుకోవాలని తెలిపారు. రామగుండం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 10వేల కోట్ల రూపాయలతో ఎరువుల పరిశ్రమను తిరిగి ప్రారంభించడం జరిగిందని, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో అవసరమైన యూరియా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థలో గత సంవత్సరం 4 వేల 800 కోట్ల రూపాయల లాభం రాగా ఈ సంవత్సరం 6 వేల 340 కోట్ల రూపాయలు లాభం వచ్చిందని, రెగ్యులర్ కార్మికులకు 34 శాతం బోనస్, ఒప్పంద కార్మికులకు 5 వేల 500 రూపాయల బోనస్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కృషి చేస్తామని, ఇందులో భాగంగా అవసరమైన ఫర్నిచర్, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నిపుణులైన వైద్యుల ద్వారా ప్రత్యేక వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.

## లబ్ధిదారులకు ఇంటి స్థలాలను కేటాయించండి

**-అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలో2008 సంవత్సరంలో అధికారులు పేదలకు ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్లనుఅందజేసిన నేటికీ స్థలాలను కేటాయించలేదని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థరాష్ట్ర కార్యదర్శి జిటీ.శ్యామ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో లబ్ధిదారులతో కలిసి ఆయనజిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి పత్రాన్ని అందించారు.స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే తాహసిల్దార్ కు ఫోన్లో మాట్లాడారు.2008లో ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిననేటికీ ఎందుకు స్థలాలను కేటాయించలేదని ప్రశ్నించారు. వెంటనే పట్టాలుపొందిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రాన్ని రెఫర్చేశారు. ఈ సందర్భంగా జీటీ శ్యామ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోసర్వేనెంబర్ 143లో 2008 సంవత్సరంలో పేద కుటుంబాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ మహిళలకు ఇంటి స్థలాల కోసం పట్టా సర్టిఫికెట్లు మండల రెవెన్యూకార్యాలయం నుండి అందజేశారనీ చెప్పారు. నేటికీ 16 సంవత్సరాలు గడిచినలబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్ల ప్రకారం ఇంటి స్థలం చూపించలేదనీ, వారికి కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు పలుసార్లు మండల రెవెన్యూకార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తులు ఇచ్చినప్పటికీ అధికారులునిర్లక్ష్యం వహించి వారి సమస్యను పరిష్కరించలేదన్నారు. రెవెన్యూఅధికారులు అందజేసిన పట్టా సర్టిఫికెట్ల లబ్ధిదారులకు స్థలాన్ని గుర్తించికేటాయించాలని ఆయన కోరారు. రెవెన్యూ అధికారులు పేదలకు పట్టా సర్టిఫికెట్లుఇచ్చి చేతులు దులుపు కోవడమే కాదని వారికి స్థలాలను కేటాయించే బాధ్యత కూడాఉందన్నారు. పేదలకు ఇంటి స్థలాలు చూపించకపోవడంతో పట్టణంలో అద్దె ఇళ్లల్లోఉంటూ అనేక అవస్థలు పడుతున్నారని, ఇంటి అద్దె, కరెంటు బిల్లులు కట్టలేనిపరిస్థితి, కుటుంబ పోషణ వారికి భారంగా మారిందని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు స్పందించి పట్టా సర్టిఫికెట్లు ఉన్నపేదలకు ఇంటి స్థలాలు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేదలకు అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని సెప్టెంబర్ 22(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని పట్టణానికి చెందిన అచి బుచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య చికిత్సకు సంబంధించి రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ ఓ సి మంజూరు చేయించారు. బుచ్చమ్మ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలు పగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తము వీరికి రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ ఓ సి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజే శారు. ఎల్ఓసి మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## దుర్గమాత మండపాలను సందర్శించిన గోదావరిఖని ఏసీపీ, సీఐ



**గోదావరిఖని సెప్టెంబర్ 22 (నినాదం):** గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ దుర్గామాత విగ్రహాలను సందర్శించి అనంతరం మండప నిర్వాహకులతో మాట్లాడుతూ. మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నవరాత్రులు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండపాల ప్రాంతాలలో బ్లూ కోల్ట్స్ పెట్రో కార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించాలని,పాయింట్ బుక్స్ చెక్ చేయాలని సూచించారు.

## మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 22(నినాదం):** జిల్లా పోలీస్ శాఖ ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమాని పై కూడ కేసు నమోదు చేయబడుతుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు.వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వరాదనీ, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. మైనర్ల కు వాహనం ఇవ్వరాదని ఎస్పీ సూచించారు.అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నెంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహన దారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. కొందరు వాహనదారులు నెంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నెంబర్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా, అన్ని వాహనాల నెంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగ్గా ఏర్పాటు చేయాలనీ లేకపోతే వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయనీ, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని తెలిపారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఉపయోగించి చైన్ స్నాచింగ్, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీస్ శాఖ నిరంతర చేపడుతుందన్నారు. జిల్లా పరిధిలోని ప్రజలు పోలీస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## కంప్యూటర్ కోర్సుకు దరఖాస్తులు చేసుకోండి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం)** ఐటిఐలో కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రాం అసిస్టెంట్ (సిఓపిఎ) కోర్సు కు దరఖాస్తులు చేసుకోవాలని వనపర్తి ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్ బాబు ఒక ప్రకటనలో కోరారు. ఈ కోర్సులో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు అవకాశం ఉందని ఆయన చెప్పారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు నేరుగా ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.విద్యార్థులు ఎస ఎస్సీ మెమో, క్యాస్ట్, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకుబోనఫైడ్, ఆధార్ కార్డు, రెండు పా స్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసు కొని రావాలనికోరారు.ఈ సీట్లకు మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందని, విద్యార్థులు ఆన్లైన్ద్వారా దరఖాస్తులు చేసుకోవా లని సూచించారు. లేదా విద్యార్థులు నేరుగావచ్చి కళాశాలలో సంప్రదించవచ్చని, ఒరిజినల్ సర్టిఫికెట్లు ఒక సెట్టు,రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు తమ వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకుల నిరంకుశ పాలనకు నిలువెత్తు నిదర్శనం

### -కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లో బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తీ, అబిద్ బస్తీ, నర్సింహ బస్తీ, శివపురం, మిథులానగర్లో హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేశారు. నిరాశ్రయులైన ప్రజలు సోమవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్దకు వచ్చి వారి ఆవేదనను వ్యక్తంచేస్తూ న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నిరాశ్రయులైన ప్రజల ఆవేదన చూసి చాలా చింతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు, నాయకులు అమాయకపు ప్రజలను ఆసరాగా తీసుకోని అనేక అక్రమాలకు పలుపడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూమి అంటే ప్రజలందరిదీ అనే ఆలోచనను మర్చిపోయి భూ కబ్జాదారులతో చేతులు కలిపి పేద ప్రజలకు అన్యాయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి నిరాశ్రయులైన ప్రజలకు న్యాయం జరిగేల కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి లోని నార్త్ ఎన్సీఎల్ కాలనీ నోబెల్ ఎన్క్లేవ్ లో దేవీ ఉపాసకులు రాచర్ల రవిచంద్ర శర్మ గృహం నందు నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు, కరుణతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శిరీష ప్రవీణ్ రావు, పూజారి వసంతా లక్ష్మణ్ గౌడ్, డప్పు కిరణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు

## డివిజన్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పి మల్లారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి కలిసి డివిజన్లో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగా సుభాష్ చంద్ర బోస్ నగర్ రోడ్లు, శ్రీరామ్ నగర్ లో నెలకొన్న రోడ్ల తోపాటు పలు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో ఆయన వివరించారు.

## ఎస్వీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 22 (నినాదం):** పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమ వారం బతుకమ్మ సంబురాలు జరిగాయి. విద్యార్థినిలు మహిళ అధ్యా పకులు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చారు. ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జాము ఆయే చందమామ అంటూ ఏమేమి పువ్వు ఎప్పునే గౌరమ్మ... ఏమేమి కాయేప్పునే గౌరమ్మ .... తంగేడు పూవెప్పునే గౌరమ్మ... తంగేడు కాయిప్పునే అంటూ పాటలు పాడి భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజించి అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
23 సెప్టెంబర్ 2025


## వంగర డాక్టర్ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని రంగయ్యపల్లి కాశ కాలనీలో సోమవారం డాక్టర్ రెహమాన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలోని మార్పుల వల్ల ప్రతి ఇంటినీ వైరల్ ఫీవర్ ఇబ్బంది పెడుతున్న సందర్భంగా, హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో, హుస్నాబాద్ ఎమ్మెల్యే స్థానిక మంత్రి ఆదేశాల మేరకు ఈ హెల్త్ క్యాంప్ ఏర్పాటుచేసి కాశ కాలనీలో అందరికీ ఆరోగ్యపరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ రెహమాన్ తెలిపారు. అదేవిధంగా డ్రై డే కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మోహన్ స్వరూప ఆశా కార్యకర్తలు రజిత తదితరులు పాల్గొన్నారు.

### ఉచితంగా 25 లక్షల
## పీఎం ఎల్పిజి కనెక్షన్లు
### హర్షం వ్యక్తం చేసిన యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల,సెప్టెంబర్ 22( నినాదం):** 25 లక్షల ఉచిత ఎల్పిజి కలెక్షన్లు మహిళల ఆరోగ్యం గౌరవానికి గొప్ప వరమని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందించిన శుభవార్త పట్ల చేవెళ్ల భారతీయ జనతా పార్టీ యువనేత, సామాజిక సేవకుడు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ... దేశంలోని మహిళల సౌఖ్యానికి, ఆరోగ్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పీఎం ఉజ్జ్వల యోజన పీఎంయువై కింద కొత్తగా 25 లక్షల ఉచిత ఎల్పిజీ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించడం మహిళా శక్తికి గొప్ప వరం అన్నారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా కనెక్షన్ల మొత్తం సంఖ్య 10.60 కోట్లకు చేరుతుందని తెలిపారు. మహిళలు పొగరహిత వంటగదుల్లో సురక్షితంగా వంట చేయగలిగేలా ఉజ్వల యోజన ఎంతగానో సహకరిస్తోందని ఇది కేవలం వంట గ్యాస్ పథకం కాదని, మహిళల ఆరోగ్యం, గౌరవం, సాధికారతకు ప్రధాన మంత్రి అందిస్తున్న ఒక మహత్తర బహుమతి అన్నారు. ప్రధాని మోదీ మహిళలను దుర్గా దేవిలా కొలుస్తారనడానికి ఇదే నిదర్శనం అని వైభవ్ రెడ్డి తెలిపారు. ఇకపై ప్రతి పేద కుటుంబ వంటగది వెలుగులు నిండుతుందని, కేంద్రం తీసుకుంటున్న ఈ నిర్ణయం పేద మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### -శంకర్‌పల్లి యువతి బారాది లావణ్యకు
### బి.ఈ.ఎస్.టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్.



**చేవెళ్ళ సెప్టెంబర్ 22( నినాదం):** ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు చేవెళ్ళ నియోజవర్గం శంకర్‌పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ - వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## బైక్ను ఢీకొన్న కార్



**చేవెళ్ల సెప్టెంబర్ 22 (నినాదం):** బైకును ఢీకొని ఇన్నోవా కార్ వాహనదారుడు, ఆపకుండా పారిపోతున్న వాహనదారుని చుట్టుపక్కల ప్రజలు పట్టుకొని దాడి చేసిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సోమవారం చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామానికి చెందిన చాకలి రాజు తన బైక్ పై వెళుతున్న క్రమంలో హైదరాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు, మహమ్మద్ ఉష్మతుల్లా ఖాన్, మహమ్మద్ నవాజ్ అలీ ఖాన్ ఇనోవా కార్తో బైక్ను ఢీకొన్నారు. ఈ క్రమంలో ఇన్నోవా కార్ వాహనదారుడు కార్ ఆపకుండా పారిపోతున్న క్రమంలో, గమనించిన చుట్టుపక్కల ప్రజలు వెంబడించి వాహనాన్ని కుమ్మెర గ్రామ పరిధిలో కుమ్మెర, ముడిమ్యాల, రావులపల్లి పరిధిలో వాహనాన్ని ధ్వంసం చేసి, వారిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ఇనోవా వాహనం ఏపీ 10ఏ జె 0639 దారులు, మహమ్మద్ ఉస్మత్ ఉల్లా ఖాన్, మహమ్మద్ నవాజ్ అలీ ఖాన్ ఈ దాడి ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా చేవెళ్ల పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఏదైనా యాక్సిడెంట్ చేసి పారిపోతున్నప్పుడు వారిని పట్టుకుని పోలీసు వారికి అప్పగించాలని, అట్టి ఆక్సిడెంట్ చేసిన వ్యక్తులపై దాడి చేస్తే చక్కెరీత్యా శిక్షార్హులవుతారని సూచించారు.

## ముల్కనూర్ లో మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం





భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 (నినాదం) హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళలకు ప్రత్యేక శ్రీ వైద్య నిధులను డాక్టర్ హారిక వైద్య శిబిరం నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రదీప్ రెడ్డి, డాక్టర్ మౌనిక, సిబ్బంది, చక్రధర్, రాజయ్య, జ్యోతి, రాజు, సురేందర్, మహేందర్, అనిత కుమారి, కల, వనజ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల భూసేకరణ వేగవంతం చేయండి : సీఎం రేవంత్ రెడ్డి
### జాతీయ రహదారుల భూసేకరణపై జిల్లా కలెక్టర్లతో సీఎం సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్22:(నినాదం)** ప్రాధాన్యత క్రమంలో జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర సీఎస్ కె. రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి జాతీయ రహదారులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, విజయవాడ ఎన్‌హెచ్%-%65 ఆరు లైన్ల రోడ్ పనులు, హైదరాబాద్%-%అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్దిం-డి ఎన్‌హెచ్-765 నాలుగు లైన్ల రోడ్, ఎన్‌హెచ్-163 మన్నెగూడ సెక్షన్ ఫోర్ లైన్ల రోడ్, హైదరాబాద్మం - చిర్యాల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ పనులపై సీఎం సమీక్ష నిర్వహించి పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్‌హెచ్ అధికారులు, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేసి జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రం మంజూరు చేసిన జాతీయ రహదారుల పనులకు భూసేకరణ ప్రథమ ప్రాధాన్యతగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌హెచ్-%163జీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 130 హెక్టార్ల భూబదలాయింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కలెక్టర్లు రైతులతో నేరుగా చర్చించి వారికి మెరుగైన పరిహారం అందుతుందని భరోసా కల్పించాలని సీఎం సూచించారు. ఖమ్మం జిల్లా పరిస్థితి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్163జీలో భాగంగా ఖమ్మం జిల్లాలో 12 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు 42 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. కొదుమూరు గ్రామంలో రైతులతో చర్చలు జరిపి పెండింగ్‌లో ఉన్న 2.6 కిలోమీటర్ల భూసేకరణను సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. 42 హెక్టార్లు ఐదు రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్నాయని, వీటిలో మూడు గ్రామాలకు సంబంధించిన పరిహారం రైతులకు అందిందని, సెప్టెంబర్ చివరినాటికి భూబదలాయింపులు పూర్తి చేస్తామని తెలిపారు. మల్లెమడుగు, రేగులచలక గ్రామాలకు సంబంధించిన పరిహారం ఎన్‌హెచ్ నుంచి ఇంకా రావాల్సి ఉందని, అక్టోబర్ 15 నాటికి ఆ రెండు గ్రామాల్లో భూబదలాయింపులు పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ వీసీ లో డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నేషనల్ హైవే ఈఈ యుగేందర్, భూసేకరణ విభాగం అధికారులు, సంబంధిత విభాగాల అధికారులుపాల్గొన్నారు.

## రోడ్డుపై పొంగి పొందుతున్న మురుగు నీరు
### -అధికారుల నిర్లక్ష్యం,అవస్థలు పడుతున్న ప్రజలు




**చేవెళ్ల సెప్టెంబర్ 22 (నినాదం):** అసలే వర్షాకాలం రోడ్లపై పారుతున్న మురుగునీరు వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని ఎట్లా ఎర్రవల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపై మురుగు నీరు ఏరులై పాడుతుంది. రోడ్డుపై మురుగునీరు నిలువ ఏర్పడడం ద్వారా ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లిమురుగు నీటినిలువతో ఆరోగ్య సమస్యలులి

మురుగునీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలు తరచూ వ్యాధులకు గురవుతున్నారని, పసిపిల్లలు వృద్ధులు తరచూ జ్వరాలు, చర్మవ్యాధులతో ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని, మురికినీరు నిల్వ ఉండడం వల్ల దోమల పెరుగుదల అధికమై, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కాలనీవాసులో చిన్నారులు నిత్యం మురుగు నీటిలో నుంచి నడవాల్సి వస్తుందని, వృద్ధులు చిన్న పిల్లలు డ్రైనేజీ మురుగునీటితో సమస్యలను వలన విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురుగునీటి సమస్యను గ్రామ పరిపాలన అధికారి (విలేజ్ సెక్రటరీ) సింధు కు సమస్యను పరిష్కరించాలని,వర్షాకాలం అయినందున గ్రామంలో పిచ్చి మొక్కలు పెరగడం వలన దోమల బెడద ఎక్కువగా ఉందని, ఇళ్లలోకి పాములు వస్తున్నాయని,శానిటైజర్ చేయాలనీ తెలపగా గ్రామ పరిపాలన అధికారి సింధు చూసి చూడనట్టుగా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ, గ్రామపంచాయతీ బడ్జెట్ లేదు అంటున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో అపర్ణ కు సమస్యను పరిష్కరించాలని కోరామని, అయినా కూడా పరిష్కారం చేయలేదని,తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందిస్తాయి.
### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 22 (నినాదం):** మెదక్ జిల్లా జిన్నారం మండలం వావిలాలలో నూతనంగా ఏర్పాటు చేసిన "అంజన క్రికెట్ గ్రౌండ్ - కింగ్స్టన్" క్రీడా మైదానాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు క్రీడల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కాలానుగుణంగా తగిన శిక్షణ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి క్రీడమైదానాలు క్రీడాకారులకు వారి నైపుణ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్, సుధాకర్ రెడ్డి, అరుణ నాగరాజు, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అధ్యక్షులు సంజీవ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు మోర గోపాల్, భీమ్ సింగ్ నాయక్, జగన్ నాయక్, కనకాచారి, నిర్వాహకులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

**జడ్చర్ల,సెప్టెంబర్ 22(నినాదం):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ జాతీయ రహదారిపై రాజాపూర్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. డ్రైవర్ నిద్రమత్తులో జారుకోవడంతో కారు డివైడర్ ను ఢీకొని అనంతరం మరో కారుపై ఎగిరిపడిరది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. మృతులు వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

## ఇంకెన్నాళ్లు ఈ కుల వివక్షత...?
### అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
### తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 (నినాదం):** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న కులము, మతము పేరట కుల బహిష్కరణ కుల అహంకార దాడులు, దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయి. నిన్నటి రోజు జగిత్యాల జిల్లాలో తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్ గా ఒక దళిత మహిళ ఉద్యోగం కొనసాగిస్తుంది కుల వివక్ష తో అందులో పనిచేసే ఉద్యోగులు మాది పెద్ద కులము మీది తక్కువ కులము తెలియదా నువ్వు తాకిన టి మేమెట్ల తాగుతాం అంటూ తోటి అటెండర్లు దళిత మహిళలు అవమానంగా మాట్లాడుతూ అవహేళన చేయడం జరిగింది. కార్యాలయానికి ఇటీవల విధుల్లో చేరిన జిపిఓలతో సమావేశం ఏర్పాటు చేశారు వారికి టీ తెప్పించారు అందరికీ టీ ఇచ్చిన తర్వాత అదే ఆఫీసులో పనిచేస్తున్న దళిత మహిళ అటెండర్ ముందుగా టి పోసుకొని తాగింది దీంతో అగ్రహానికి గురైన ఇద్దరు మహిళలు మిగిలిన టి మొత్తం పారబోశారు, మీకంటే పెద్ద కులం వాళ్ళమని తెలియదా నువ్వు ముట్టుకున్న టీ మేము తాగుతాము అనుకున్నవా అంటూ విపరీతమైన బూతులు తిట్టారు .కోపానికి గురై ఇష్టానుసారంగా మాట్లాడారు మనస్థాపానికి గురి అయిన దళిత మహిళ తీవ్ర అవమానానికి గురై కన్నీటి పర్యాంతమైంది. మీ పెద్ద కులం వారు తక్కువ కులం వారు పండించిన పంట తినకూడదు, తవ్విన బావులో నీళ్లు తాగకూడదు, పీల్చి వదిలిన గాలిని పీల్చకూడదు, దళితులు నడిచిన నేల మీద మీరు నడవకూడదు ఇవన్నీ పాటించని మీకు మీరు పెద్ద కులపోలు ఎలా అవుతారు ఈ అంటుడు ముట్టుడు మీకు నచ్చిన వాటికి ఉండదు నచ్చని వాటికి మాత్రం ఉంటుంది మరి మా దళితుల ఓట్ల కోసం మా ఇంటి దగ్గరకు వచ్చి గుమ్మం ముందు నిలుచుండి రెండు చేతుల దండం పెట్టి ఓట్లు అడుక్కునప్పుడు మాది దళిత కులమని ,మేము అంటరానివారమని తెలువదా ఇటువంటి అవమానాలు కొనసాగిస్తూనే బయట మాత్రం అంతా ఒకటే మనమందరం హిందువులం బంధువులం అంటారు. ఇలాంటి దురాగతాలను ఖండించరు కులాల పేరా మతాల పేరిట భారతదేశ వ్యాప్తంగా రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయి .స్వతంత్రం వచ్చి 8 దశాబ్దాలు అవుతున్న దళిత, బహుజనుల పైన దాడులు అత్యాచారాలు,హత్యలు, మానభంగాలు జరుగుతూనే ఉన్నాయి ఎన్ని ప్రభుత్వాలు మారిన దళితులపైన దాడులు మాత్రం ఆగడం లేదు కాబట్టి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా దళితుల పైన దాడులను అరికట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని నిన్న జరిగిన జగిత్యాల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన దళిత మహిళ పైన అవహేళన చేస్తూ కుల అహంకార మాటలు మాట్లాడిన మహిళల పైన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెడుతూ వారి పైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నాం.

### నాగారంలో వరద ముప్పు కాలనీలు
## కాపాడదెవరు మహాప్రభు...
### వరద ముంపు సమస్యపై మహిళల రాస్తారోకో
### 22 కాలనీల మహిళలు రోడ్డెక్కి నిరసన



**కీసర, సెప్టెంబర్ 22, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 22 కాలనీల ప్రజలు వరద ముంపు సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వర్షాకాలంలో తమ నివాస ప్రాంతాలు నీట మునిగిపోతుండటంతో, బహిరంగ రహదారులు కాలువలుగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం పెద్ద సంఖ్యలో మహిళలు కలిసి నాగారం ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. మురికి నీటికి శాశ్వత పరిష్కారంగా మెయిన్ రోడ్డు వెంబడి పక్కా మురికి కాల్వ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్ని ప్రభుత్వాలు మారినా మాకాలనీ వరద ముప్పు ప్రాంతాల నుంచి కాపాడే నాధుడే ముందుకు రాకపోవడంతో మాబ్రతుకులు చిందరవెందర, అలాగే నానా రకాల క్రిమి, కీటకాల మధ్య అనారోగ్యంతో బ్రతుకుతున్నామని, ఈ సమస్యల నుండి మమ్మల్ని కాపాడే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాల్లో వరదనీరు ఇళ్లలోకి ప్రవేశించడం, రోడ్లు గుంతలు కావడం వంటి సమస్యలు కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్నాయని, మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ప్రముఖ నినాదాలతో కాలనీ మహిళలు రోడ్డు నెక్కి తమ నిరసన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ పిల్లలు స్కూళ్లకు వెళ్లలేకపోతున్నారని, వృద్ధులు బయటకు రావలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఆ తరువాత పోలీసులు వచ్చి మహిళలతో మాట్లాడి రాస్తారోకోను ముగింపునకు తీసుకువచ్చారు. సమస్యపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని మహిళలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ రాస్తారోకోలో బీఎంఆర్ కాలనీ, సాయి రత్న కాలనీ, ఎస్ఎల్ఎన్ కాలనీ, తివారి ఎంక్లేవ్, అరవింద నగర్ కాలనీ, మనీ ఎంక్లేవ్, వీఆర్ నగర్ కాలనీ, సాయి సంజీవ్ నగర్, బిపిసి, బీబీసీ కాలనీ తదితర కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### విజయవాడ ఉత్సవ్‌కు
## తొలగిన అడ్డంకి
### దేవాలయ భూముల వినియోగంపై పిటిషన్ డిస్మిస్

న్యూఢల్లీ,సెప్టెంబర్22(నినాదం): విజయవాడ ఉత్సవ్‌కు ఆటంకం తొలగింది. ఉత్సవ్ నిర్వహణకు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖల్కెన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూముల్కెతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు- వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషనర్‌కు నేరుగా ఏద్కెనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాట్కెన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది. భక్తుల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను నిలిపేందుకు రాజకీయ కారణాలతోనే పిటిషన్ వేశారని చెప్పారు. వ్యవసాయ భూముల్కెతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని.. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఏమైనా ఉంటే హైకోర్టు చూసుకుంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై జోక్యానికి విషయమేవిరీ కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రారంభమైన దుర్గాష్టమి వేడుకలు
### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి దంపతులు







**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దుర్గాష్టమి వేడుకలు కన్నుల పండుగగా ప్రారంభమైన్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించారు. బాలత్రిపుర సుందరిగా అమ్మవారు సోమవారం చిన్నపిల్లలందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేలా కాపాడబడాలని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి దంపతులు (ధర్మపత్ని కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి) ,లీడర్ కొలన్ నరసింహారెడ్డి దంపతులు ధర్మపత్ని పద్మమ్మ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు బాల పాశుపతి చండీ హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట గ్రామం దిన దినాభి వృద్ధి చెందాలని దుర్గాష్టమి వేడుకలలో కొలను శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకలలో నిజాంపేట ప్రజలందరూ కూడా వేలాదిగా తరలివచ్చి అమ్మవారి బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమివ్వ డంతో ప్రజలందరూ అమ్మవారిని తన్మయత్వంతో చూసి తరించిపో యారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ మేకల వెంకటేష్ దంపతులు వారి ధర్మపత్ని లక్ష్మి,బొర్రా అశోక్,కొలన్ మాణిక్ రెడ్డి,పంగా శ్రీనివాసరావు, నిజాంపేట్ గ్రామ పెద్దలు,భక్త మహాశయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం 23 సెప్టెంబర్ 2025



## పిల్లల మేధోవికాసంపై అంగన్వాడీలో అవగాహన

మిర్యాలగూడ , సెప్టెంబర్ 22 (నినాదం)

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో పోషణ మాసం కార్యక్రమాలు సీడీపీఓ రేఖల మమత ఆధ్వర్యంలో ఇస్లాంపురం సెక్టార్ పరిధిలోని ముతిరెడ్డికుంట అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు షెడ్యూల్ లో భాగంగా ఇసీసీఇపై ప్రత్యక్ష అవగాహన పిల్లల మేదో వికాసానికి ఎంతో తోడ్పడే చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై లబ్ధిదారులకు అవగాహన కల్పించి ప్రీస్కూల్ లోని పిల్లలు చేసిన యాక్టివిటీస్ తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. చిరుదాన్యాలను ప్రదర్శించి లబ్ధిదారులకు పోషకాహార ప్రాముఖ్యత వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ లబ్ధిదారులు, తల్లిదండ్రులు సంరక్షకులతో.. పోషకాహార ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ రెహానా అంజలీదేవి నాగమణి, హెల్పర్లు సైదమ్మ హైమవతి నాగలక్ష్మి, కిషోరబలికలు లబ్ధిదారులు పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం స్మారక పాటల పోటీలు

కోదాడ, సెప్టెంబర్ 22, (నినాదం):

స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఐదవ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 25న జిల్లాస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మనం వికాస వేదిక అధ్యక్షులు, సుధా కోఆపరేటివ్ బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల బాలికలకు, పెద్దలకు రెండు కేటగిరీలుగా ఈ పోటీలు నిర్వహించి, ప్రోత్సాహక నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సృజన కాన్సెప్ట్ స్కూల్ నందు ఉదయం నుండి సాయంకాలం వరకు పాటల పోటీలు జరుగుతాయన్నారు. అదే రోజు సాయంకాలం పుర ప్రముఖులచే ప్రశంసా పత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో సంగీత, సాంస్కృతిక పురోభివృద్ధి ధ్యేయంగా మనం వికాస వేదిక పనిచేస్తున్నట్లు తెలిపారు. ఆ మహా గాయకునికి సూర్యాపేట పట్టణంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని వారికి ఆరోజు ఘనమైన నివాళి అర్పించాలనీ కోరారు. కళాకారులలో దాగి ఉన్న ప్రతిభని ప్రోత్సహించాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన వారు 25వ తేదీ ఉదయం 10 గంటల లోపు 99129 82446 నెంబర్ లో నమోదు చేసుకొని రూ.100 చెల్లించవలసి ఉంటుందన్నారు.



## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ సెప్టెంబర్ 22( నినాదం):

జనవరి 25 నుంచి 28 తేదీల వరకు హైదరాబాదులోజరిగే ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు మనల అరుణ కోరారు. సోమవారం స్థానికంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు విద్యా, వైద్యం, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం తేవాలని కోరారు. మహిళలపై జరుగుతున్న హింస దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఊర్మిళ ఐద్వా నాయకు రాలు జానకమ్మ, లింగమ్మ, పద్మ, లక్ష్మమ్మ, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి

విగ్రహ దాత వరికుప్పల విజయ్ భువనేశ్వరి (దంపతులు)

మునుగోడు సెప్టెంబరు 22(నినాదం)



మునుగోడు మండల పరిధి లోని, రావిగూడెం గ్రామానికి చెం దిన, విగ్రహదాతలు వరికుప్పల విజయ్ భువనేశ్వరి దంపతులు ,కనకదుర్గ దేవి విగ్రహాన్ని గ్రామ ప్రజలకు అందించడం జరిగింది. విగ్రహ దాతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తొమ్మిది రోజులు జరిగే దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అలాగే పూజా కార్యక్రమంలో పాల్గొని, మా గ్రామ ప్రజలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# డెక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీలో తీవ్ర ఉద్రిక్తత

### రాళ్లు, కర్రలతో పోలీసులపై దాడి చేసిన వలస కూలీలు

### భారీగా మోహరించిన పోలిస్ బలగాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 22 (నినాదం)

పాలక వీడు మండల పరిధిలోని భవాని పురం లో గల డెక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీ లో యూపీ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు హల్చల్ చేస్తూ. బందోబస్తు






కు వచ్చిన స్థానిక పోలీసుల పై రాళ్లతో,బడితెలతో తీవ్రంగా దాడి చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం డెక్కన్ ఫ్యాక్టరీ లో కాంట్రాక్ట్ పద్ధతిలో కార్మికుడు ( లేబర్) గా పని చేస్తున్న యూపి రాష్ట్రం,బలియా జిల్లాకు చెందిన వినోద్ అనే వ్యక్తి(ఆదివారం )సాయంకాలం అందాజా 7 గంటలకు బట్టలు ఉతుకుతుండగ ప్రమాదవశాత్తు కిందపడి తలకి బలమైన గాయం తగలడంతో ఫాక్టరీ యాజమాన్యం సహాయంతో మిర్యాల గూడ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు హార్ట్ ఎటాక్ తో మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తోటి కూలీలు యాజమాన్యం పై రాళ్లతో దాడికి దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు జోక్యం చేసుకొని గొడవను అదుపులోకి తెస్తున్న క్రమంలో పోలీసుల పై రాళ్లతో, కర్రలతో దాడికి దిగారు. దాడిలో ఎస్సై కి స్వల్పంగా గాయాలు తగిలినట్టు తెలిపారు. కాగా సమస్యను సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఉన్నతాధికారులు బలగాలతో బరిలోకి దిగారు. దాడి చేసిన వారిలో ప్రధాన సూత్రధారి ని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించినట్టు సమాచారం. కాగా దాడిలో పాల్గొన్న వారందరూ పక్కనే వున్న అడవిలోకి పరారయ్యారు

**సీ జి ఎం నాగమల్లిశ్వర్ రావు వివరణ:**

గొడవ పూర్తిగా కార్మికులకు వారి కాంట్రాక్టరు కు సంబందించినది . కుటుంబానికి చెల్లించాల్సిన నష్టపరిహారం గురించి వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గొడవ పెద్దది కావడం తో మేము పోలీసులకు సమచారం అందించాము రంగంలోకి దిగిన పోలీసులపై అనవసరంగా దాడి చేశారు.

ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఆరోపణలు:

గతంలో కొత్త ప్లాంట్ నిర్మిస్తున్నపుడు కూలీలు చనిపోయారని అది గుట్టు చప్పుడు కాకుండా యాజమాన్యం సెటిల్మెంట్ చేశారు. అదే తరహాలో మృతుని కుటుంబానికి పూర్తి స్థాయి లో పరిహారం అందదేమో అని ఆందోళనకు దిగారు . ఈ క్రమంలో దాడికి యత్నించారు అని స్థానికంగా వున్న ప్రజలు చర్చించుకుంటున్నారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా?!

### కొద్ది జాగ్రత్తలతో మీ సొత్తు భద్రం

### కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

కోదాడ, సెప్టెంబర్ 21 (నినాదం)



విద్యాసంస్థలకు దసరా సెలవులు మొదలయ్యాయి. ఇంకోపక్క బతుకమ్మ సందడి ప్రారంభమైంది. దీంతో పిల్లలతో సహా కుటుంబాలు స్వగ్రామాలు లేదా విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శనకు బయలుదేరనున్నాయి. ఇదే అదునుగా దొంగలు తమ చేతులకు పదును పెట్టే అవకాశముంది. ఈ నేపథ్యాన కష్టపడి సంపాదించిన నగదు, ఆభరణాలు దొంగలపాలు కాకుండా కోదాడ నియోజకవర్గ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి సూచించారు. పోలీసుశాఖ పరంగా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాత్రి వేళ గస్తీ ముమ్మరం చేశామని వెల్లడించిన ఆయన ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

**డి.ఎస్.పి జారీ చేసిన సూచనలు**

పేపర్లు, ఖాళీ సంచులు ఏరుకోవడం, ఇతర సామగ్రి అమ్మకం పేరిట వచ్చే వారి విషయంలో అప్రమత్తంగా ఉంటూ ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. తాళం వేసి ఉన్న ఇళ్ల వద్దకు ఒకటి, రెండు సార్లు ఎవరైనా వచ్చి వెళ్లిన అప్రమత్తం కావాలి

ఇళ్లలో వృద్ధులు ఉంటే అపరిచితులకు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దని సూచించాలి. తరచుగా పరిశీలించాలని ఇరుగుపొరుగు వారికి తెలపాలి. వీరి ద్వారా తరచూ సమాచారం తెలుసుకోవాలి.

ఇతర చోట్లకు వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టొద్దు. బ్యాంక్ లాకర్లలో పెట్టడం ద్వారా భద్రత ఉంటుంది. ఇంటికి తాళం వేసి చాలారోజులు వెళ్లాల్సి వస్తే సమీప పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలి. తద్వారా సిబ్బంది గస్తీకి వచ్చినప్పుడు పరిశీలించే అవకాశం ఉంటుంది.

కాలనీలు, అపార్ట్మెంట్లు, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం. తద్వారా ఎక్కడ ఉన్నా సెల్ఫోన్లోనే తమ ఇంటి చుట్టూ జరుగు తున్న అంశాలను తెలుసుకోవచ్చు. అలాగే, అపార్ట్ మెంట్లకు 24గంటల పాటు ఉండేలా వాచ్మెన్లను తప్పనిసరి నియమించుకోవాలి. అంతేకాక సమీప పోలీసుస్టేషన్ తో పాటు పెట్రోలింగ్ సిబ్బంది ఫోన్ నంబర్లు తీసుకుంటే అనుమానితులు కనిపించిన ప్పుడు సమాచారం ఇవ్వడం వీలవుతుంది.

బీరువా తాళాలు ఇంట్లో పెట్టకుండా వెంట తీసు కెళ్లాలి. ఇంటి తాళం కానరాకుండా చూస్కోవాలి. అలాగే, ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టం అమర్చుకోవడం సురక్షితం.



## దశదినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు సెప్టెంబర్ 22 (నినాదం)

మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా .చౌటుప్పల్ మండలం. పంతంగి గ్రామానికి చెందిన, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీరిక అంజిరెడ్డి అలాగే, నారాయణపురం మండలం వాయిల పల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్టు సత్యనారాయణ తల్లి అండాలు వీరి ఇరువురు పది రోజులకు మరణించగా, వీరి దశ దిన కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని. భగవంతుణ్ణి పార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి. వారితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల క్యాటరింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### గురుకుల పాఠశాల క్యాటరింగ్ కాంట్రాక్ట్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజ్ గౌడ్

మునుగోడు సెప్టెంబర్ 22 (నినాదం)



గురుకుల పాఠశాల క్యాటరింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, మునుగోడు పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశం నిర్వహించారు గురుకుల పాఠశాల క్యాటరింగ్ కాంట్రాక్ట్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు నాగరాజు గౌడ్. వారు మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరంగాను క్యాటరింగ్ సేవలు అందించడం కొరకు టెండర్లు వేయడం జరిగింది . అట్టి టెండర్లను దక్కించుకోవడం జరిగింది. ఇప్పటి వరకు కూడా విద్యార్థులకు సేవలు అందిస్తున్నామని, అన్నారు. 2024 జూన్ లో అప్పుడు ఉన్నటువంటి డైట్ చార్జీలు మెనూ ప్రకారం టెండర్లు వేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 2024 లో ప్రభుత్వం అన్ని గురుకులాల్లో, కామన్ టైం టేబుల్ తీసుకురావడం జరిగిందని అందువలన పిల్లలకు టిఫిన్ సమయం 7 గంటలకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, దీనివలన తెల్లవారుజామున 3 గంటలకే మేము లేచి పిల్లలకు టిఫిన్లు రెడీ చేసి 7 గంటలకు అందించడం జరుగుతున్నదని తెలిపారు. దీనివలన తీవ్రంగా నష్టపోతు వచ్చామని తెలిపారు. విద్యా సంవత్సరం మధ్యలో ఉండటం వలన పిల్లలకు ఎలాంటి ఇబ్బంది పెట్టలేక మేము ఇబ్బంది పడుతున్నామని, తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. ఆ విద్యా సంవత్సరం మొత్తం సేవలందించామని అన్నారు. ఏప్రిల్ 2024 గ్యాస్ ధరలు పెరిగాయని, అవి కూడా మేమేం భరిస్తున్నమని తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరం మొత్తం మేము చాలా నష్టపోతున్నామని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి మే నెలలో టెండర్లు అయితే మంచి ధరకు మాకే వస్తే ఈ నష్టాన్ని కవర్ చేసుకుంటూ సేవలు అందిద్దాం అనుకున్నాం. కానీ మాకు ఇప్పటికి కూడా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండా పాత ధరలతో మమ్ములను చేయమని ఒత్తిడి చేస్తూ, అప్పటి వరకు కూడ మాతో పని చేయించుకున్నారని, నిజానికి మేము టెండర్ వేసిన విద్యా సంవత్సరం పూర్తయిందని అదికాక ప్రభుత్వం మధ్యలో డైట్ చార్జీలు పెంచి మాకు కూడా ఒక పైసా కూడా పెంచలేదని అన్నారు. ఇంతలా నష్టపోతు సేవలందించడం మా వల్ల కావడం లేదని, ప్రభుత్వం మా యందు దయ తలచి గతంలో గరిష్ట ధర పది 10 రూపాయలు ఉంది. ఇప్పుడు 40% డైట్ చార్జీలు పెంచినందుకు మాకు కనీసం 12 రూపాయలు పెంచితే, దసరా సెలవుల అనంతరం మేము క్యాటరింగ్ సేవలు కొనసాగిస్తామని. లేనియెడల మేము సర్వీస్ చేయలేమని దయచేసి ప్రభుత్వం అర్థం చేసుకొని, ధరలు పెంచాలని కోరారు. దసరా పండుగ ఉన్నది కాబట్టి పెండింగ్లో ఉన్న బిల్లులను త్వరగా ఇస్తే మాకు మేలు జరుగుతుందని లేనియెడల మాకు చావే మార్గమని, ఇది ప్రభుత్వ హత్యగానే భావిస్తామని అన్నారు. మా ఇంటి ఆడవాళ్ళ మెడల్లోని తాళిబొట్టు అమ్ముకొని గురుకులంలోని, విద్యార్థులకు సేవ చేస్తున్నామని, పురుగుల మందు తాగి చావడానికైనా సిద్ధంగా నిఉన్నామని, ప్రభుత్వం మాపై కొంచమైన కనికరం చూపించడం లేదని, మా సమస్యలు మీ సమస్యగా భావించి ప్రభుత్వం వెంటనే మాకు పెండింగ్లో ఉన్న బిల్లులను పంపియాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న కోదాడ డిఎస్పి

కోదాడ, సెప్టెంబర్ 22. (నినాదం)



ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కోదాడ పట్టణానికి చెందిన బాడిశ సత్యనారాయణ అనే వ్యక్తి పుట్టుకతో ఒక కాలు పోగా, మధ్యలో రోడ్డు ప్రమాదంలో మరొక కాలు కోల్పోయాడు. దీంతో ఇంట్లో నుంచి కదలేని పరిస్థితి. కుటుంబ భారాన్ని పోషించేందుకు చేతుల సాయంతో కుట్టుమిషన్ నేర్చుకున్న సత్యనారాయణ రోజు ఇంటి నుంచి మిషన్ దగ్గర రావడానికి ట్రై సైకిల్ లేకపోవడంతో ఆటోకి రోజుకు 200 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. సత్యనారాయణ దుస్థితిపై పత్రికల్లో కథనాలు రావడంతో స్పందించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి దివ్యాంగుడికి తన సొంత ఖర్చులతో ట్రై సైకిల్ కొనుగోలు చేశాడు. తన అతని ఇంటికెళ్లి ట్రైసైకిల్ అందజేశారు.

## పోరాటాలతోనే సమాజం మార్పు

### కన్నెకంటి రంగయ్య ధన్యజీవి




మిర్యాలగూడ సెప్టెంబర్ 22( నినాదం):

పోరాటాలతోనే సమాజం మార్పు జరుగుతుందని, పోరాటాలు సాగించే కమ్యూనిస్టు పార్టీలకే భవిష్యత్తు ఉందని, ఆ పార్టీలు సమాజానికి ప్రత్యామ్నాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని యాద్గారుపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కన్నెకంటి రంగయ్య సంస్మరణ సభలో ముందుగా రంగయ్య చిత్రపటానికి పూలమాలు చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగయ్య చేసిన పోరాటాలు త్యాగాలను నేటి కార్యకర్తలు గుర్తుచేసుకొని భవిష్యత్తు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. పేదరికంలో చిన్ననాటి నుండి చనిపోయే వరకు ఎర్రజెండా నీడలో అనేక ఉద్యమాలు పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. ఆదర్శ కమ్యూనిస్టుగా రంగయ్య నిలిచారన్నారు. గ్రామ పంచాయతీ తొలి సర్పంచిగా, మండల తొలి ఎంపీపీగా అనేక సేవలు అందించారని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, మండల కార్యదర్శి ఎం.రవినాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గాయం ఉపేందర్రెడ్డి జిల్లా నాయకులు చౌగాని సీతారాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరశురాములు, వినోద్ నాయక్, వాడపల్లి రమేష్ నాయకులు గోవర్ధన, అరుణ, శాఖ కార్యదర్శి కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం పాల్గొన్నారు.



# గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

### పోలీస్‌లు ఘన నివాళులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 22 ( నినాదం)

మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ నజీరుద్దీన్ సోమవారం తెల్లవారుజామున గుండె పోటుతో మరణించారు. సూర్యాపేట జిల్లా భీమవరం కు చెందిన నజీరుద్దీన్ మిర్యాలగూడ లో శాంతినగర్ నివసిస్తున్నారు. ఆయనకు కుమారుడు, కుమార్తె సంతానం. అయన పార్థివ దేహానికి మిర్యాలగూడ ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ పూల మాలలతో అంజలి ఘటించి కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షులు జయరాజ్ ట్రాఫిక్ సిబ్బంది నివాళు లర్పించారు. ఆయన కుమారుడు అమెరికా నుండి రాగానే అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పటివరకు వారి పార్థివ దేహాన్ని నార్కెట్ పల్లి కామినేని హాస్పిటల్ లో భద్రపర్చారు

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

23 సెప్టెంబర్ 2025




## ప్రత్యేక పూజలతో దుర్గామాతను ఆరాధించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**జిన్నారం, నినాదం:** బొల్లారం మున్సిపల్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల భాగంగా ఉత్తరాది ప్రజలు భక్తిశ్రద్ధలతో కలశ యాత్రను నిర్వహించారు. మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యాత్రను ప్రారంభించారు. మహిళలు తలపై కలశాలను ధరించి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దుర్గామాత ఆలయంలో పవిత్ర జలాలతో అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో దుర్గామాతను ఆరాధించారు. ఈ సందర్భంగా వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ "ఉత్తరాది ప్రజల ఆచారాలను ప్రతి ఏటా కొనసాగించేందుకు సహకారం అందిస్తానని, దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, గోపాలమ్మ, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ సంబరాలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 22 (నినాదం):** కల్వకుర్తి స్థానిక శ్రీ కృష్ణవేణి డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థినులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు బతుకమ్మ చుట్టూ ఆడిపాడి, పాటలతో సందడి చేస్తూ వేడుకలను మరింత ఆహ్లాదకరంగా మార్చారు. కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ జి. ప్రవీణ్, యాజమాన్య సభ్యులు హాజీపాష, చంద్రమౌళి, రవిప్రకాష్, నిరంజన్, రమేష్ గౌడ్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థినుల ఆటాపాటలు, బతుకమ్మ గీతాలు చూసిన వారిని అలరించాయి. కాలేజీ ప్రాంగణం రంగురంగుల పూలతో, విద్యార్థుల ఉత్సాహంతో కేరింతలతో కళకళలాడింది.

## ప్రభుత్వం మారే వరకు అరెస్టులు ఆగవా..? దశరథ్ నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 22 (నినాదం):** రేవంత్ సర్కార్ మారేంతవరకు అరెస్టుల పర్వం ఆగదా అని ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం 420 హామీలను ఇచ్చి అవి నెరవేర్చకపోవడం ప్రజలు ప్రశ్నిస్తుంటే వారిపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. గిరిజన జాతి పై కేవలం సర్కార్ కక్ష కట్టిందని ఫైరయ్యారు. ఎస్టీ జాబితాలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉన్న వారందరి మధ్య చిచ్చు పెట్టి పాలనపై దృష్టి పెట్టకుండా ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సంఘాలు సోమవారం సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమాన్ని తలపిచ్చగా రాష్ట్ర ఎల్ హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ ను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ గిరిజనులతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో రానున్న స్థానిక ఎన్నికల్లో అర్థమవుతుందని తెలిపారు. గిరిజనులతో పెట్టుకున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ మట్టిలో కొట్టుకపోవడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో సుమన్ రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో గంజాయి కలకలం

**వికారాబాద్, సెప్టెంబర్ 22(నినాదం ):** జిల్లా పరిధిలోని కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాథోడ్ వినోద్ కుమార్ ,పోలీసు బృందం శనివారం గంజాయి సరఫరా చేస్తున్న బీహార్ చెందిన నిందితుడు ఎండీ.ముస్తాకిన్ పట్టుకున్నారు. ఎస్సై కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రా నుండి తీసుకొచ్చి తాండూరు మండలం గోపన్పల్లి గ్రామ సమీపంలో పలువురికి అమ్మడానికి రోడ్డు మార్గంలో వెళుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులకు పక్క ప్రణాళికతో కరణ్ కోట్ ఎస్సై, పోలీస్ బృందం అతడిని పట్టుకొని సోదా చేయగా 130 గ్రాముల గంజాయి పొట్లాలు లభించాయి. దీంతో అతడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసుకుని, బీహార్ చెందిన నిందితుడు ఎండీ.ముస్తాకిన్ ను తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి రిమాండ్ కు తరలించినట్టు కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ కుమార్ తెలిపారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**నాచారం, సెప్టెంబర్ 22 (నినాదం) :** దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ వెంకటేశ్వర నగర్ షిరిడి సాయిబాబా ఆలయంలో ఏర్పాటుచేసిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిలను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్టు కార్యవర్గం నాదం చారి, వీరభద్రరావు, సంక్షేమ సంఘం కార్యవర్గం, బీఆర్ఎస్ నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, నేమూరి మహేష్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ పాల్గొన్నారు.

# మా భూములు తీసుకుంటే బజారున పడతాం

### ప్రభుత్వం భూమి విక్రయిస్తే మార్కెట్ ధర

### మా భూమి తీసుకుంటే కంటి తుడుపు చెల్లింపులా...



**వికారాబాద్, సెప్టెంబర్ 22(నినాదం):** ప్రభుత్వం రాష్ట్ర రాజధానికి వెలుపల మరో మనిహారం ట్రిపుల్ఆర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో దక్షిణ, ఉత్తరం రెండు భాగాలుగా గుర్తించి చర్యలు ప్రారంభించింది. దక్షణం భాగం భూసేకరణ పూర్తి చేసుకుని టెండర్లు పిలిచే స్థాయికి చేరుకున్న తరుణంలో ప్రభుత్వం ఉత్తర భాగం తుది అలైన్‌మెంట్‌పై దృష్టి సారించింది. ఇటీవలే అందుకు సంబంధించిన సర్వే నెంబర్లను ప్రకటించింది. దీంతో రైతుల గుండెల్లో రైళ్లు పరుగెత్తడం మొదలైయింది. వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట, మోమిన్ పేట మండలాల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ల నుండి తుది అలైన్ మెంట్ ను ప్రభుత్వం ఖరారు చేసింది. మోమిన్ పేట మండలంలోని చీమలదారి గ్రామ రెవిన్యూ పరిధిలో కొన్ని సర్వే నెంబర్లనుండి అలైన్మెంట్ ఉండగా నవాబుపేట మండలంలో అధిక విస్తీర్ణం భూమినుండి ట్రిపుల్ఆర్ నిర్మాణం జరగనున్న నేపథ్యంలో రైతులు భూములు ఇవ్వడానికి రైతులు ససేమిరా అంటున్నారు. ఇటీవల జిల్లా కేంద్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి శ్రీధర్ బాబును స్థానిక చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో కలసి భూములు తీసజకోవద్దని వినతిపత్రం అందజేశారు. చిట్టిగిద్ద, దాతపూర్, యావపూర్, వత్తిమీనపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని పలు సర్వే నంబర్ల నుండి, నవాబుపేట మండలం నుండి అలైన్ మెంట్ ఖారారు చేశారు. అదేవిధంగా వికారాబాద్ మండలం నుండి, పూడూర్ మండలం రెవెన్యూ పరిధిలో రింగురోడ్డు అలైన్ మెంట్ ను అధికారులు ఖరారు చేశారు. అధికంగా నవాబుపేట రెవెన్యూ పరిధిలో భూ విస్తీర్ణం ఉండటంతో ఈ మండలం నుండి రైతులు అధికంగా వ్యతిరేకస్తున్నారు. మిగతా మండలాల రైతులు సహితం తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ గత కొన్నాళ్ళుగా జిల్లా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తూ భూములు తీసుకోవద్దని కోరుతున్నారు. ఫిర్యాదు లు అందుకున్న మంత్రులు, అధికారులు స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామని హామీ లు ఇస్తున్నారు. అభ్యంతరాలకు విధించిన గడువు కూడ ముగుస్తున్న నేపథ్యంలో రైతులకు ఏలాంటి సమాధానం లభించనున్నాదో వేచి చూడాలి. అయితే మాకున్న అర ఎకరం, ఎకరం భూమిని తీసుకుంటే మా బతుకులు బజారున పడతాయని అలైన్ మెంట్ ను మార్చాలని కొందరు, తగిన మూల్యం చెల్లించాలని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ జిల్లా అభివృద్ధితో ముడిపడిన ఈ భూ సమస్యను అధికారులు ఏవిధంగా పరిష్కరించనున్నది అనేది ప్రశ్నగా మిగిలింది. రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేరనేది ఇక్కడ స్పష్టంగా అర్థమవుతోంది. ప్రభుత్వం భూమి విక్రయిస్తే మార్కెట్ రేటు మా భూములు తీసుకుంటే కంటి తుడుపు ధర కల్పించి ప్రజల ఉసురు తీయడం ప్రభుత్వానికి తగదని రైతులు వాదిస్తున్నారు. భూములు తీసుకోవడం అనివార్యమైతే మార్కెట్ ధర చెల్లించాలని కొందరు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,19,21 ప్రకారం జీవనోపాధిని ఆస్తి రక్షణ, హక్కును రక్షిస్తూ న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

### మా బతుకులు ఆగం అవుతాయి

– స్వయం ప్రకాశ్ రావు రైతు, చించల్‌పేట



ఉన్న కాస్త భూమిని ప్రజాప్రయోజనం పేరిట తీసుకుంటే మా బతుకులు ఎం కానున్నాయి. ముందు అలైన్ మెంట్ మార్చి కొందరి ప్రయోజనాలకోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైన చర్య కాదు. పాత అలైన్ మెంట్ కొ నసాగించాలి.

### వ్యవసాయమే మా బతుకు దెరువు

– పద్మారావు, చిట్టిగిద్ద



అనాదిగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాము. ఉన్నఫలంగా ఉన్న మొత్తం భూమి రోడ్డు కోసం తీసుకుంటే మేమేలా బతకాలి భవిష్యత్ తరాలకు స్థిరాస్తి ఏమివ్వాలి. ప్రభుత్వం పునరాలోచించాలి పాత అలైన్మెంట్ కొనసాగించాలి.

### మార్కెట్ రేట్ చెల్లించాలి

– కృష్ణా రెడ్డి, చించల్‌పేట



ప్రభుత్వం అవసరాలకోసం ప్రభుత్వం భూమిని ప్రజాప్రయోజనం కోసం విక్రయిస్తే మార్కెట్ రేట్ తీసుకున్నప్పుడు రైతుల భూమి తీసుకున్నపుడు కూడ మార్కెట్ రేటు చెల్లించాలి. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుంది.

## గోపాల్ పేటలో చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 22 (నినాదం):** స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గోపాల్ పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు డాక్టర్ శ్రావణి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 61 మంది చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 44 మంది పిల్లలకు తక్కువ బరువుతో పోషక ఆహార లోపం ఉన్నట్లు గుర్తించినట్లు డాక్టర్ శ్రావణి చెప్పారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు వారికి కావలసిన మందులు ఇవ్వడం జరిగిందని, అదేవిదంగా తల్లులకు పోషక ఆహారంపై అవగాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా చిన్నపిల్లలకు కూడా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 24న నేత్ర వైద్యులు, 26న జనరల్ ఫిజిషియన్, 29న చర్మవ్యాధి వైద్యులు, అక్టోబర్ 1న పళ్ళ వ్యాధి వైద్యులు వస్తారని డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చాంద్ పాషా, సిహెచ్ఓ సిద్దా గౌడ్, సూపర్వైజర్స్ సుమిత్ర, కౌసల్య, వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్లు మధుబాబు, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ వడ్లకొండ నరేశ్‌ను సన్మానించిన నాగులమ్మ ప్రెస్ క్లబ్



**మల్హర్ సెప్టెంబర్ 22 (నినాదం):** నాగులమ్మ నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగులమ్మ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం కుమార్, జాయింట్ సెక్రటరీ గా మడుగురి నాగరాజు, కోశాధికారి జల్లారపు ప్రసాద్, ప్రెస్ క్లబ్ సభ్యులు చొప్పరి రాజయ్య, లింగన్న పేట శ్రీనాథ్ చొప్పరి రాజు, చెందము భాస్కర్. పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం

- గుండెపుడిలో ఘనంగా అమ్మవారికి పూజలు



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 22(నినాదం):** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మరిపెడ మండలం గుండెపుడి గ్రామ మండపంలో అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన చేసిన అమ్మవారు సోమవారం రోజున బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి నిర్వాహకులు మాలోత్ అంకిత దంపతులు (విగ్రహం ఇచ్చిన వారు) సపావత్ భూలక్ష్మి దంపతులు, గుండా శ్యాంసుందర్ రెడ్డి – శోభ దంపతులు పువ్వాడ హరిప్రసాద్ మంజుల దంపతులు అమ్మవారి మాలాధారణ ప్రారంభం మాలాధారణ భక్తులకు కావలసిన వస్త్రాలను బహుకరించవారు వి. లక్ష్మి ఖమ్మం. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజల నిర్వహించారు. నవరాత్రుల్లో మొదటి రోజు దుర్గమ్మ 'బాలత్రిపుర సుందరి' గా దర్శనమిస్తున్నారు. ఈరోజు అమ్మవారికి లేత గులాబి రంగు చీరను అలంకరిస్తారు. అమ్మవారికి ఇష్టమైన తుమ్మి పూవులతో పూజ చేస్తారు. బెల్లపు పరమాన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. ఈరోజు రవికుల గుడ్డ దానం చేస్తే పుణ్యం కలుగుతుంది. సద్బుద్ధి కార్యసిద్ధి లభిస్తుంది. త్రిపురుని భార్య త్రిపుర సుందరీ దేవి అంటే ఈశ్వరుడి భార్య గౌరీదేవి అని అర్థం. అమ్మను ఆరాధిస్తే మానసిక బాధలు తొలిగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు. త్రిపురసుందరీ దేవి అనుగ్రహం కోసం ఈరోజు బాలార్చన చేస్తారు. ఈ దేవత అనుగ్రహిస్తే సంతానం కలుగుతుంది. ఈరోజు రెండు నుంచి పదేళ్ల లోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా భావించి పూజ చేసి కొత్త బట్టలు పెడతారు.

**శరన్నవరాత్రుల్లో అమ్మవారి.. విశిష్టతలు**

బాలా త్రిపురసుందరి ఆవిర్భావం గురించి బ్రహ్మాండ పురాణంలో, లలితా సహస్రంలో కూడా కనిపిస్తుంది. భండాసురుడు అనే రాక్షసుడికి 30 మంది పిల్లలు ఉండేవారు. ఇంద్రాది దేవతల్ని గడగడలాడించిన భండాసుర పుత్రుల్ని హంసలు లాగుతున్న కన్యక రథంపై వచ్చి అమ్మవారు వారందరినీ సంహరించిందట. అరివీర భయంకరులైన రాక్షసులందరినీ కేవలం ఒకే ఒక్క అర్ధచంద్ర బాణంతో సంహరించిందట. బాలగా కనిపించినా అమ్మవారి బలం తక్కువ కాదు. బాలా త్రిపురసుందరి దేవిని ఈరోజు 'ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యైనమోనమః' అనే మంత్రాన్ని 108 సార్లు పఠిస్తే పుణ్యం లభిస్తుంది. అమ్మవారిని పూజిస్తే శత్రువులు నశిస్తారు. ధనం వృద్ధి చెందుతుంది. ఆయురారోగ్యాలు కలుగుతాయి.

## చేనేత రుణమాఫీ వెంటనే అమలు చేయాలి

- చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు



**మునుగోడు సెప్టెంబర్ 22 (నినాదం):** మునుగోడు మండలకేంద్రంలోని, చేనేత కార్మికుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, చేనేత రుణమాఫీ గత సంవత్సరం ఆగస్టు 7 వ తేదీన ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడం జరిగిందని, సంవత్సరం గడిచిన ఏ ఒక్క కార్మికునికి రుణ మాఫీ కాలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, కార్మికుల ఖాతాలో రుణ మాఫీ డబ్బులు జమచేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. చేనేత వృత్తి నడవకపోవడం వలన చేనేత కార్మికులు, అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చేనేత భరోసా కార్మికునికి 18వేలు, అనుబంధ కార్మికునికి 6 వేల భరోసా పతకాన్ని అమలు చేయాలని, కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, చేనేత కార్మిక సంఘం మండల, కార్యదర్శి సింగం శివయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిరియాల అశోక్, మునుగోడు పట్టణ అధ్యక్షుడు చిలుకూరు మధు, కార్యదర్శి కర్నాటి రాజు, పలివెల కార్మిక సంఘం కార్యదర్శి చెరుపల్లి రాము, మాజీ అధ్యక్షులు సింగం గిరి, మరియు సింగం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 158 ఫిర్యాదులు





**వికారాబాద్, సెప్టెంబర్ 22(నినాదం):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు, ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర క్షేత్రంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం



**మహదేవపూర్ సెప్టెంబర్ 22, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రంలో గురువారం దేవీ శరన్నవ రాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు శుభానంద దేవీ, సరస్వతి అమ్మవార్లకు పూర్ణాభిషేకం జరిపారు. గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనము అఖండ దీపారాధన దీక్షా వస్త్ర ధారణ రక్షాబంధనము నిర్వహించారు. సాయంత్రం గణపతి నవగ్రహ నమక చమక పంచసూక్త మూలమంత్ర చండీ హవన కార్యక్రమాన్ని ఆలయ అర్చక జరిపారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 6గంటల వరకు ప్రముఖ ప్రవచన కర్త బ్రమ్మశ్రీ పాలెపు చంద్రశేఖర్ శర్మ వారిచే దేవి వైభవ ప్రవచన జరుగుతునని ఈవో మహేష్ తెలిపారు. రాత్రి 7.30 గంటల నుండి భజన కార్యక్రమం చతుర్వేద సేవలు హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.మహేష్, మాజీ ధర్మకర్త అశోక్. శుభానంద దేవి అలంకరణ దాత పెండ్యాల కృష్ణ మూర్తి దంపతులు. గ్రామస్తులు భక్తులు అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ పట్టివేత

**మహదేవపూర్ సెప్టెంబర్ 22, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ బి2 నుండి ఆదివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న యూరియా ట్రాక్టర్ ను పట్టుకొని సీజ్ చేసినట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ట్రాక్టర్ను ఆపి డాక్యుమెంట్లు తనిఖీ చేయగా అతను ఎలాంటి డాక్యుమెంట్లు చూపించలేదని వెంటనే ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

